ప్రజాశక్తి
శనివారం 10 ఆగస్టు 2024 5 అనంతపురం

'క్విట్ కార్పొరేట్.. సేవ్ అగ్రికల్చర్'

జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు

అనంతపురం క్లాక్ టవర్ వద్ద నిరసన తెలుపుతున్న రైతు, కార్మిక సంఘాల నాయకులు

దేశ సంపదను లూటీచేసే కార్పొరేట్ సంస్థలను బహిష్కరిద్దాం.. వ్యవసాయ కార్మిక రంగాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో జిల్లా వ్యాప్తంగా రైతు, శ్రామిక, కార్మిక సంఘాల నేతలు 'క్విట్ కార్పొరేట్' నిరసన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. దేశ సంపదను లూటీ చేస్తున్న కార్పొరేట్లను బహిష్కరిద్దామని రైతు, కార్మిక సంఘాల నేతలు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ విధానాలను వ్యతిరేకిస్తూ వ్యవసాయ కార్మిక సంఘాన్ని కాపాడుకుందాం అని నిరసన ర్యాలీలు చేపట్టారు. "క్విట్ కార్పొరేట్- సేవ్ అగ్రికల్చర్" నినాదంతో అనంతపురం జిల్లా కేంద్రంతో పాటు మున్సిపాల్టీలు, మండల కేంద్రాల్లో ర్యాలీలు కొనసాగాయి. అనంతపురంలోని లలిత కళాపరిషత్ కూడలి నుంచి వందలాది మంది టవరక్లాక్ వరకు ప్రదర్శన చేపట్టారు. అక్కడ క్వింట్ కార్పొరేట్.. సేవ్ అగ్రికల్చర్ అంటూ నినాదాలు చేశారు. గత పదేళ్లుగా కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ వ్యవసాయాన్ని విచ్ఛినం చేస్తూ కార్పొరేట్లకు ఎర్ర తివాచీ వేస్తున్నారని చెప్పారు. ఇలాంటి చర్యలను తిప్పికొట్టి కార్పొరేట్‌లను తరిమి కొట్టాలని నాయకులు పిలుపునిచ్చారు.

వార్త 6లో

కూటమిలో లుకలుకలు..!

◆ధర్మవరంలో టిడిపి, బిజెపి నేతల మధ్య విభేదాలు ◆ప్రతి విషయంలోనూ పోటాపోటీ



ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం, బిజెపి, జనసేన మూడు పార్టీలు కూటమిగా పోటీ చేశాయి. అందులో ఉమ్మడి అనంతపురం జిల్లాలో ధర్మవరం అసెంబ్లీ నియోజకవర్గ స్థానం ఒక్కటే తెలుగుదేశం పార్టీ కాకుండా బిజెపికి కేటాయించారు. ఇందులో ముందుగా మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ అభ్యర్థి అని ప్రచారం సాగింది. అయితే చివరి నిమిషంలో ఆయన కాకుండా సత్యకుమార్‌కు బిజెపి అధిష్టానం టిక్కెట్టు ఖరారు చేసింది. దీంతో అలకబూనిన సూర్యనారాయణ పార్టీకి దూరంగా ఉంటూ వస్తున్నారు. ఎన్నికలకు ముందు నుంచి అక్కడ టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా పరిటాల శ్రీరామ్ వ్యవహరిస్తూ వస్తున్నారు. ఆయన కూడా ధర్మవరం టిక్కెట్టు ఆశించారు. కూటమి నుంచి బిజెపి అభ్యర్థిగా సత్యకుమార్‌కు టికెట్టు ఇవ్వడంతో ఎన్నికల్లో శ్రీరాం ఆయనకు మద్దతు పలికారు. అదే విధంగా జనసేన తరుపున అక్కడ రాష్ట్ర నాయకులు చిలకం మధుసూదన్‌రెడ్డి ఉన్నారు. ఆయన కూడా టిక్కెట్టు ఆశించినప్పటికీ బిజెపికి కేటాయించడంతో ఆయన కూడా సత్యకుమార్‌కు మద్దతునిచ్చారు. ముగ్గురి మద్దతుతో అక్కడ బిజెపి గెలిచింది. వైసిపి అభ్యర్థి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఓటమి చెందారు. రాష్ట్రంలోనూ కూటమే అధికారంలో రావడంతోపాటు సత్యకుమార్‌కు వైద్యఆరోగ్య శాఖమంత్రిగా అవకాశం దక్కింది. ఇప్పుడు ఈ నియోజకవర్గంలో మూడు పార్టీల మధ్య ఆధిపత్యపు పోరు నడుస్తోంది. ఎవరి మాట చెల్లుబాటు కావాలన్న దానిపై ప్రతి విషయంలో పోటీ నెలకొంటోంది. అనేక ఏళ్లుగా తాము పార్టీకి పనిచేసి, ఇప్పుడు తమ పార్టీ విజయం సాధించిన నేపథ్యంలో పాలనా వ్యవహారాల్లో తమ మాట చెల్లుబాటు కావాలని బిజెపి నాయకులు ఆశిస్తున్నారు. అంతేకాకుండా ఎన్నికల సమయంలో కొంత మంది వైసిపిని వీడి బిజెపిలోకి చేరినవారూ ఉన్నారు. వీరందరూ తమ మాట చెల్లుబాటుకై ప్రయత్నాలు చేస్తున్నారు. ఇక బిజెపి అంతగా బలంలేని చోట తమ మద్దతుతోనే గెలిచిందని తెలుగుదేశం నాయకులు భావిస్తున్నారు. అందుకోసం తమకు అధిక ప్రాధాన్యత ఉండాలని పోటీ పడుతున్నారు. ఇదే సందర్భంలో రాష్ట్ర వ్యాప్తంగా తమ ప్రభావంతోనే కూటమి విజయం సాధించిందని జనసేన నేతలంటున్నారు. ఇలా ముగ్గురి మధ్య పోటీ తీవ్రతరమవుతోంది. ఈ నేపథ్యంలోనే శుక్రవారం నాడు బత్తలపల్లిలో బిజెపి, టిడిపి నేతల మధ్య వివాదం చోటు చేసుకుంది. ఇది బయటకొచ్చిన అంశమవుతే రాకుండా లోలోనా అంతర్గత వివాదాలు చాలానే నడుస్తున్నాయి. వీటిని ఏ రకంగా అధికమించాలని యోచిస్తున్న దాఖలాలు ముఖ్య నేతల్లో కనిపించడం లేదు. ఎవరి పట్టును నిలుపుకునేందుకు వారు తమతమ ప్రయత్నాలు చాపకింద నీరులా చేస్తున్నారు. అందుకోసం పాలనా వ్యవహారాల్లో సైలెంట్‌గా పావులు కదుపుతున్నారు. దీంతో మూడు పార్టీల మధ్య పోరు రోజురోజుకు చాపకిందనీరులా విస్తరిస్తూపోతోంది.

అనంతపురంలో బుద్ధదేవ్ భట్టాచార్యకు నివాళులు అర్పిస్తున్న సిపిఎం నాయకులు

నిజాయితీ కలిగిన ప్రజా నేత బుద్ధదేవ్ భట్టాచార్య

సిపిఎం ఆధ్వర్యంలో నివాళి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ప్రజా సమస్యల పరిష్కారంలో నిబద్ధతగలిగిన నేత బుద్ధదేవ్ భట్టాచార్య అని సిపిఎం నాయకులు తెలిపారు. సిపిఎం నేత, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య మతి పట్ల సిపిఎం అనంతపురం జిల్లా కమిటీ తీవ్ర విచారాన్ని వ్యక్తం చేసింది. శుక్రవారం ఉదయం స్థానిక గణేనాయక్ భవన్‌లో సిపిఎం జిల్లా ఆఫీస్ ఇన్‌ఛార్జి టి.సురేష్ అధ్యక్షతన సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్ మాట్లాడుతూ భట్టాచార్య 1966లో తన విద్యార్థి దశ నుంచే పోరాటం మొదలు పెట్టారన్నారు. విద్యార్థి, యువజన ఉద్యమాల్లో ఆయన పాల్గొన్నారని తెలిపారు. 1968లో పశ్చిమ బెంగాల్ డెమొక్రటిక్ యూత్ ఫెడరేషన్ (డివైఎఫ్) రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారన్నారు. కమ్యూనిస్టు రాజకీయాల పట్ల ఆకర్షితుడై బెంగాల్ కమ్యూనిస్టు ఉద్యమంలో కీలక నేతగా ఎదిగారన్నారు. నిబద్ధత గల కార్యకర్తగా వివిధ బాధ్యతలు చేపట్టారన్నారు. 1985లో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుడుగా, 2000 సంవత్సరంలో పొలిట్‌బ్యూరో సభ్యుడు గాకు ఎన్నికై 2015 వరకు కొనసాగారన్నారు. వామపక్ష సంఘటన ప్రభుత్వంలో దాదాపు మూడు దశాబ్దాల పాటు మంత్రిగా, 11 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా బుద్ధదేవ్ విశిష్ట పాత్ర పోషించారని చెప్పారు. ఆయన స్వయంగా కవి, నాటక రచయిత అన్నారు. అనేక అంతర్జాతీయ సాహితీ రచనలను బెంగాలీలోకి అనువదించారని తెలియజేశారు. అంకితభావం కలిగిన కమ్యూనిస్టుగా బుద్ధదేవ్ నిరాడంబరమైన జీవితాన్ని కొనసాగించారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి వి.రామిరెడ్డి, నాయకులు వెంకటనారాయణ, చంద్రశేఖర్ రెడ్డి, నాగమణి, ప్రకాష్ , శివ, చంద్ర, వన్నూరప్ప, సునంద, భీమేష్ పాల్గొన్నారు.

గుంతకల్లులో..

గుంతకల్లు: పట్టణంలోని హంపిరెడ్డి భవనంలో బుద్ధదేవ్ భట్టాచార్య సంతాప సభను శుక్రవారం నిర్వహించారు. ఆ సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బి.శ్రీనివాసులు, మారుతి ప్రసాద్, కసాపురం రమేష్, సాకే నాగరాజు, రంగమ్మ, షబ్బీర్, సురేంద్ర వెంకీ వీరన్న, రామంజి పాల్గొన్నారు.

దగ్గుపాటికి శుభాకాంక్షలు తెలుపుతూ నగరంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు

ఎమ్మెల్యే 'దగ్గుపాటి' జన్మదిన వేడుకలకు ఏర్పాట్లు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ జన్మదిన వేడుకలకు పార్టీ శ్రేణులు, అభిమానాలు భారీ ఏర్పాట్లు చేశారు. శనివారం నాడు ఆయన పుట్టిన రోజు నేపథ్యంలో నగరంలో ఎక్కడ చూసినా భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, దగ్గుపాటి అభిమానులు, శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలుపుతూ అన్ని ప్రాంతాల్లోనూ ఫ్లెక్సీలు కట్టారు. ప్రభుత్వాసుపత్రి, అనాథ, వద్ధాశ్రమాల్లో అన్నదానం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. అనంతపురం అర్బన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంతో పాటు పలు ప్రాంతాల్లో మెగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకోసం శుక్రవారం రాత్రే ఏర్పాట్లు పూర్తి చేశారు. తనకు శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చే వారు పూలహారాలు, బోకేలు, శాలువాలు, కేకులు తీసుకుని రావొద్దని ఎమ్మెల్యే దగ్గుపాటి విజ్ఞప్తి చేశారు. ఏవైనా తీసుకుని రావాలంటే పెన్నులు, పెన్సిళ్లు, పుస్తకాలు తీసుకుని రావాలని సూచించారు.

నేడు న్యాక్ బృందం రాక

కళ్యాణదుర్గం : పట్టణంలోని ఎస్‌విజిఎన్ డిగ్రీ కళాశాలను పరిశీలించేందుకు శనివారం న్యాక్ బృందం వస్తున్నట్లు ప్రిన్సిపల్ జయరామిరెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. కళాశాలలో 1984 నుంచి 2024 వరకూ డిగ్రీ చదివిన పూర్వ విద్యార్థులు ఈ బృందంతో ప్రత్యేకంగా సమావేశం కావాలని తెలిపారు. ఆ బృందం మంచి గ్రేడ్ ప్రకటిస్తే కేంద్ర ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తుందని, తద్వారా కళాశాలను పతాక స్థాయిలో అభివృద్ధి చేసే అవకాశాలు ఉంటాయన్నారు. ఈ సువర్ణ అవకాశాన్ని గుర్తించి పూర్వ విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరై కళాశాల అభివృద్ధికి దోహద పడాలని కోరారు.

పొత్తు ధర్మాన్ని విస్మరించిన టిడిపి : బిజెపి

ప్రజాశక్తి-కుందుర్పి

కూటమి ప్రభుత్వం అంటే బిజెపి, టిడిపి, జనసేన పార్టీలతో ఏర్పడిన ఎన్‌డిఎ ప్రభుత్వమని అయితే స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ(ఎస్ఎంసి) ఎన్నికల్లో టిడిపి నాయకులు పొత్తుధర్మాన్ని విస్మరించడం బాధాకరమని బిజెపి మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు శుక్రవారం సోషల్ మీడియాలో తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపి నాయకులు ఎస్ఎంసి ఎన్నికల్లో బిజెపిని విస్మరించి వైసిపి నాయకులతో కుమ్మక్కవడం బాధాకరమన్నారు. బిజెపి పొత్తులో లేదనే విధంగా వ్యవహరించడం టిడిపి నాయకులకు సరికాదన్నారు. మీరు ఇలాంటి పనులు చేయడం వల్ల ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుకు చెడ్డ పేరు వస్తుందని తెలుసుకోవాలన్నారు. కుందుర్పిలో ఎస్ఎంసి ఎన్నికల్లో బిజెపికి అన్యాయం జరిగిందని రాష్ట్ర పార్టీ అధ్యక్షురాలు పురందేశ్వరికి ఫిర్యాదు చేస్తానని తెలిపారు. టిడిపి నాయకులు ఇలాంటివి పునరావృతం చేస్తే రాబోయే రోజుల్లో పరిణామాలు తీవ్రంగా ఉంటాయని బిజెపి నాయకులు స్పష్టం చేశారు.

పాఠశాలలో తాగునీటి సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి: బ్రహ్మసముద్రం

మండలంలోని గొల్లలదొడ్డి(పైదొడ్డి) ప్రాథమిక పాఠశాలలో తాగునీటి సమస్యను నూతన ఎస్ఎంసి సభ్యులు పరిష్కరించారు. హెచ్ఎం వరలక్ష్మి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పాఠశాలలో నెలకొన్న తాగునీటి సమస్యను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించారన్నారు. గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు తాగునీటి సమస్యను నూతన కమిటీ ఛైర్మన్ నగేష్ దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన ఆయన శుక్రవారం పంచాయతీ బోరు నుంచి పైపులైన్ వేయించి విద్యార్థుల దాహార్తి తీర్చారు. కార్యక్రమంలో నగేష్, టిడిపి నాయకులు శివయాదవ్, ఉపాధ్యాయుడు శ్రీరాములు పాల్గొన్నారు.

తాగునీటి పథకం కార్మికులను తొలగించే కుట్ర

కలెక్టరేట్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన చేస్తున్న తాగునీటి సరఫరా కార్మికులు

◆కంట్రోల్ క్వాలిటీ అసెస్మెంట్ ప్రతిపాదనలు అమలు చేయొద్దు

◆కలెక్టర్‌కు విన్నవించిన సిఐటియు రాష్ట్ర నాయకులు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఉమ్మడి అనంతపురం జిల్లాలో శ్రీసత్యసాయి, శ్రీరామిరెడ్డి తాగునీటి సరఫరా విభాగంలో పని చేస్తున్న కార్మికులను తొలగించే కుట్ర చేస్తూ గత రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన క్వాలిటీ కంట్రోల్, క్వాలిటీ అసెస్మెంట్ కమిటీ ప్రతిపాదనలను అమలు చేయకుండా ప్రస్తుత కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు, శ్రీ సత్యసాయి, శ్రీరామిరెడ్డి తాగునీటి సరఫరా పథకం కార్మికుల యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు జి. ఓబులు డిమాండ్ చేశారు. శ్రీ సత్యసాయి, శ్రీరామిరెడ్డి తాగునీటి సరఫరా పథకం కార్మికుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం అనంతపురం కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జి.ఓబులు మాట్లాడుతూ తాగునీటి సరఫరా కార్మికులకు నెలనెలా వేతనాలు ఇవ్వడంలో ప్రభుత్వం, అధికారుల నుంచి తీవ్ర నిర్లక్ష్యం కొనసాగుతోందని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ప్రతి మూడు నెలలకు ఒకసారి కార్మికులు వేతనాల కోసం రోడ్లెక్కాల్సిన దుస్థితి ఉండేదన్నారు. నిధులు కేటాయించకుండా తాగునీటి పథకాలను నిర్వీర్యం చేసేందుకు గత ప్రభుత్వం కుట్ర చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులను తగ్గించడానికి క్వాలిటీ కంట్రోల్, క్వాలిటీ అసెస్మెంట్ పేరుతో ప్రతిపాదన తీసుకొచ్చింద న్నారు. అది అమలు చేస్తే కార్మికుల తొలగింపులు జరుగుతాయని తెలిపారు. కొత్త ప్రభుత్వం కార్మికులకు నష్టం చేకూర్చే ఇలాంటి నిర్ణయాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పిఎఫ్, ఈఎస్ఐ అమలుచేయాలన్నారు. కార్మికులకు బకాయి వేతనాలు, పిఎఫ్ చెల్లించాలన్నారు. తాగునీటి కొళాయిలకు మీటర్లు బిగించరాదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షురాలు ఎం.నాగమణి, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి ఉపేంద్ర, శ్రీ సత్యసాయి, శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్షులు తిప్పేస్వామి, నరేష్, నాయకులు ఈశ్వరయ్య, కె.రాము, నాగభూషణ, నీలకంఠ పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

సమావేశాలకు పూర్తి సమాచారంతో హాజరవ్వాలి

అధికారులతో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

ప్రజాశక్తి-గార్లదిన్నె

సర్వసభ్య సమావేశాలకు పూర్తి సమాచారంతో హాజరుకావాలని, ప్రజలకు జవాబుదారీగా ఉండాలని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ అధికారులకు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీవో వెంకటలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావే శానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గత ఐదేళ్లలో ఎన్ని నిధులు వచ్చాయి ఏమేమి అభివృద్ధి పనులు జరిగాయని శాఖల వారీగా సమీక్షించారు. ముఖ్యంగా ఇరిగేషన్ శాఖలో దక్షిణ కాలువకు ఉన్న ఒకటి నుంచి 11వ డిస్ట్రిబ్యూషన్ వరకూ కాలువ పరిస్థితులపై ఆరా తీశారు. వీటికి సంబంధించి ఇరిగేషన్ అధికారుల వద్ద సరైన సమాచారం లేకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలో ఎక్కడా తాగునీటి సమస్య లేకుండా ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను ఆదేశించారు. అనంతరం అగ్రికల్చర్, హార్టికల్చర్, విద్య, వైద్యం, పంచాయతీ రాజ్ శాఖల అధికారులతో వారి వారి శాఖల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై చర్చించారు. సమావేశంలో ఎంపిపి వెంకటనారాయణ, వైస్ ఎంపిపి రామ్మోహన్ రెడ్డి, తహశీల్దార్ ఈరమ్మ, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన ఎమ్మెల్యే సురేంద్రబాబు

ఎస్పీకి పూలమొక్క అందిస్తున్న ఎమ్మెల్యే

కళ్యాణదుర్గం : ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు శుక్రవారం అనంతపురం నగరంలోని ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ మురళీకృష్ణను మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు జిల్లాలో శాంతి భద్రతలపై చర్చించారు. నియోజకవర్గ పరిధిలో సమస్యల పరిష్కారం కోసం పోలీస్ శాఖ నుంచి తగిన సహకారం అందించాలని ఎమ్మెల్యే ఎస్పీని కోరారు.

చదువుతోనే గిరిజనుల అభివృద్ధి

కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

చదువుతోనే గిరిజనుల అభివృద్ధి సాధ్యం అని, ప్రతి గిరిజనుడు వారి పిల్లల్ని తప్పకుండా బాగా చదవించాలని కలెక్టర్ డా॥వి.వినోద్‌కుమార్ సూచించారు. అనంతపురం పాతూరులోని గిరిజన భవనములో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ గిరిజనుల పిల్లలు చదువుకోవడం వల్ల వారి జీవన విధానంలో మార్పులు వస్తాయన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకుని, అభివద్ధి చెందాలన్నారు. ప్రభుత్వం గిరిజనులకు విద్య, వైద్యం అందిస్తుందని దాని ఉపయోగించుకోవలన్నారు. గిరిజనుల కోసం వసతి గహాలు, అంగన్ వాడీ కేంద్రాల అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలు, జిల్లా కేంద్రంలో గిరిజన భవనం ఇవ్వాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో డిటిడబ్ల్యూవో రామాంజనేయులు, డిఎంహెచ్ఓ దేవి, డీపీవో ప్రభాకర్ రావు, బిసి సంక్షేమ శాఖ డిడి ఖుష్బు కొఠారి పాల్గొన్నారు.

తాగునీటి సరఫరా కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

తాగునీటి సరఫరా పథకంలో పని చేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కారానికి కషి చేయాలని కలెక్టర్ డా॥వి.వినోద్‌కుమార్ అధికారులకు తెలియజేశారు. శ్రీ సత్యసాయి, శ్రీరామి రెడ్డి తాగునీటి పథకం కార్మికుల సమస్యలపై శుక్రవారం స్థానిక కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో సత్యసాయి తాగినీటి సరఫరా బోర్డ్ కమిటీ సమావేశాన్ని జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు తాగునీటి సరఫరా అందించడంలో ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. కార్మికులకు సకాలంలో వేతనాల అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. జెడ్పీ ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ వివిధ మున్సిపాలిటీల నుంచి జిల్లా పరిషత్‌కు రావాల్సిన నీటి బిల్లులు రూ. 92.64 కోట్లు బకాయి ఉన్నాయన్నారు. తక్షణమే ఆ బకాయలు చెల్లించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

ఆదివాసి దినోత్సవం కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్

విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

నాగిరెడ్డిపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ ముట్టడి

బ్రహ్మసముద్రం : వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని కోరుతూ శుక్రవారం రైతులు నాగిరెడ్డి పల్లి సబ్ స్టేషన్ ముందు బైఠాయించారు. రైతులు మాట్లాడుతూ వేళాపాలా లేని విద్యుత్ కోతలతో సకాలంలో నీరందక పంటలు ఎండిపోతున్నాయని వాపోయారు. అటు వర్షాలు లేక ఇటు బోరు బావులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న నేపథ్యంలో పంటల సాగు ప్రశ్నార్థకంగా మారుతోందన్నారు. అంతరాయం లేకుండా సకాలంలో విద్యుత్ సరఫరా చేయాలని పలుమార్లు విద్యుత్ అధికారులకు విన్నవించినా ప్రయోజనం లేదన్నారు. ఇకనైనా అధికారులు స్పందించి వ్యవసాయానికి సకాలంలో నాణ్యమైన విద్యుత్‌ను అంతరాయం లేకుండా ఇవ్వాలని కోరారు. ఈ విషయంపై ఎడి శ్రీనివాసులు రెడ్డి, ఎఇ బాలచంద్రను వివరణ కోరగా చిన్న చిన్న ఆయిల్ ఫిల్టర్‌ల వల్ల కొంత సమస్య ఉన్న మాట వాస్తవమే అన్నారు. మూడు రోజుల్లో రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తామన్నారు.

ఎస్ఎంసి ఛైర్మన్లకు సన్మానం

పామిడి : గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్ తనయుడు, మండల టిడిపి ఇన్‌ఛార్జి గుమ్మనూరు ఈశ్వర్ ఆధ్వర్యంలో శుక్రవారం స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ(ఎస్ఎంసి) నూతన ఛైర్మన్ల సన్మాన సభ నిర్వహించారు. గుమ్మనూరు ఈశ్వర్ పామిడి పట్టణంతో పాటు మండల వ్యాప్తంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి శాలువా కప్పి పూలమాలలతో ప్రతి ఒక్కరినీ సన్మానించారు. గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ మీ మీద నమ్మకంతో ఎస్ఎంసి ఛైర్మన్లుగా ఎన్నుకున్నారని, మీరు బాగా పని చేసి మీ పాఠశాలలను అభివృద్ధి చేసి ప్రభుత్వం, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్‌కు మంచి పేరు తీసుకుని రావాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ, మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతిపత్రం అందిస్తున్న రైతుసంఘం నాయకులు

దళితులకు న్యాయం చేయండి

గార్లదిన్నె: గత వైసిపి ప్రభుత్వంలో అన్యాయానికి గురైన దళిత కుటుంబాలకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు తరిమెల నాగరాజు వినతిపత్రం అందించారు. శుక్రవారం నాడు మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యేను కలిసి సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ వైసీపీ నాయకులు గత ఐదు సంవత్సరాల కాలంలో కల్లూరు, కోటంక, ముకుందాపురం గ్రామాల్లో దళితుల భూములను అన్యాయంగా ఆక్రమించుకున్నారని చెప్పారు. ఆ భూములను స్వాధీనం చేసుకుని బాధిత దళిత రైతులకు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మండల కేంద్రంలో వైసిపి నాయకులు వైఎస్ఆర్సిపి నాయకులు తప్పుడు పట్టాలు సృష్టించి ప్రభుత్వ భూమిని వెంచర్‌గా మార్చి స్థలాలను విక్రయించేందుకు సిద్ధం అయ్యారని, దీనిని స్వాధీనం చేసుకుని పేదలకు పట్టాలు ఇవ్వాలని కోరారు. రైతుసంఘం మండల కార్యదర్శి చెన్నారెడ్డి మాట్లాడుతూ సాగునీటి కాలువలు కంపచెట్లతో నిండిపోయాయని, వాటిని శుభ్రం చేయించాలన్నారు. జమ్ములదిన్నె చెరువు నుంచి జరుగుతున్న అక్రమంగా మట్టిని తరలింపును ఆపాలన్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున, నల్లప్ప, బాధిత రైతులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

శింగనమల : బుక్కరాయసముద్రం మండలం రోటరీపురం సమీపంలో ఉన్న శ్రీనివాస రామానుజన్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం రక్తదానం శిబిరం ఏర్పాటు చేశారు. కరస్పాండెంట్ ఆలూరు సాంబశివారెడ్డి తండ్రి ఆలూరు సుంకిరెడ్డి వర్ధంతి రోజును పురస్కరించుకుని ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 115 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. సేకరించిన రక్తాన్ని ప్రభుత్వం ఆసుపత్రి సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మానవతా సంస్థ కన్వీనర్ తరిమెల అమర్‌నాథ్‌రెడ్డి, బాలకృష్ణ, యు.శ్రీనివాసులు సాయి చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలి

వజ్రకరూరు : గర్భిణులు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి పావని సూచించారు. ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భగా వివిధ రకాల మూత్ర, రక్త పరీక్షలు, ఎత్తు, బరువు వంటి పరీక్షలు నిర్వహించారు. తర్వాత ఆరోగ్య విషయాల గురించి అవగాహన కల్పించారు. రక్తహీనత నివారణకు సరైన పోషకాహారం తీసుకోవాలని ఐరన్, ఫోలిక్ మాత్రలు తీసుకుని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తర్వాత బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. అలాగే లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం నేరం అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్లు శేఖర్, స్వర్ణలత, ఎంఎల్‌హెచ్‌పిలు భవాని, భారతి, నాగసురేఖ, రూప, ఎఎన్ఎంలు లలిత, సలీమా, ఫార్మాసిస్ట్ మంగమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ రాణి ఎస్తర్, స్టాఫ్‌నర్స్ జినత్, ఉన్నిసా, ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL (ON THE FILE OF HON'BLE DISTRICT JUDGE) ANANTHAPURAMU

O.P.No:20/2024

Between:
Bangi Nagaraju ...Petitioner
And
1.Anusha Projects Pvt.Ltd, rep by its Manager, and 2 Others ...Respondants

NOTICE TO RESPONDANTS NO:1 & 3

To,
R1: Anusha Projects Pvt.Ltd, rep by its Manager, C/o New Wokha Village, Wokha, Wokha Nagaland State-797111, Owner of Crime Vehicle Bearing No:NL-05-G-1889 (R.C. Owner of Crime Vehicle)
R3: Bishnu Hembron S/o Raju nanjith, Major, Hindu, R/at Jhirka Village, Ulgadda Po, Ulgara, Bokarao Mandal, Jharkand State, (Driver of Crime Vehicle)

Where as the above Said Petitioner filed the above Case Seelcing Compensation against you and others. The above Case is Posted 23-08-2024 at 10-30 A.M.for yours appearance of you have filed to appear before the Said Court Personally or through an Advocate on that date.the Matter willbe decided Exparty.

(By order of the court)

P.CHENNA REDDY,
Advocate, Anantapuramu
Andhra Pradesh, Cell:9440093880

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: KALYANADURGAMU

O.S.No: 558/2022

Between:
Mala Kollapurappa ...Plaintiff
And
Mala Siddamma & another ...Defendants

NOTICE TO DEFENDANTS NO:7 & 8

To,
D7: Mala Ramesh S/o Chinna Thippaiah, R/o Veparalla (Village), Rayadurgam (Mandal), Ananthapuramu District.
D8: Mala Anjineyulu S/o Late Chinna Thippaiah, R/o Kalagodu (Village), Gummagatta (Mandal), Ananthapuramu District.

పై దావాలోని 7 మరియు 8వ ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తం పై కోర్టు వారు 30-08-2024వ తేది నాటికి వాయిదా వేసినారు. కావున ఆ రోజు ఉదయం 10:30 గంటలకు మీరు స్వయంగా కానీ లేదా వకీలు ద్వారా కానీ హాజరై మీ యొక్క అభ్యంతరములు తెలుపుకొన వచ్చును. అట్లు హాజరు కాని యెడల పై కేసు మీ పరోక్షము నందు తీర్మానించబడును అని తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

S.B.SUBBAIAH,
Advocate, Anantapuramu
Cell:9393725919.

కార్పొరేట్లను తరిమికొడదాం

'క్విట్ ఇండియా' స్ఫూర్తితో క్విట్ కార్పొరేట్-రైతుసంఘాల ఆధ్వర్యంలో నిరసనలు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

దేశ సంపదను లూటీ చేస్తున్న కార్పొరేట్లను తరిమికొడదామని రైతు, కార్మిక సంఘాల నేతలు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ విధానాలను వ్యతిరేకిస్తూ శుక్రవారం రైతు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నగరంలో 'క్విట్ కార్పొరేట్- సేవ్ అగ్రికల్చరల్' అనే నినాదంతో నిరసన ర్యాలీ చేపట్టారు. ఇందులో భాగంగా స్థానిక లలిత కళాపరిషత్ కూడలి నుంచి ప్రారంభమైన ర్యాలీ టవర్‌క్లాక్ వరకూ సాగింది. అనంతరం టవర్‌క్లాక్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఎపి రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి.మల్లికార్జున, రైతు కూలీసంఘం రాష్ట్ర కార్యదర్శి ఇండ్ల ప్రభాకర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు డి.చిన్నప్పయాదవ్, సిఐటియు జిల్లా అధ్యక్షురాలు ఎం.నాగమణి, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.రాజారెడ్డి, జిల్లా అధ్యక్షులు రాజేష్‌గౌడ్, రైతు కూలీసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, రైతు కూలీసంఘం ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, కౌలు రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల రంగయ్య, కౌలు రైతుసంఘం జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా 1942 ఆగస్టు 9న బ్రిటీష్ పాలకులు దేశం వదిలి వెళ్లాలని నాడు గాంధీ క్విట్ ఇండియా ఉద్యమానికి పిలుపునిచ్చారన్నారు. అదే స్ఫూర్తితో దేశంలోని కార్పొరేట్లను తరిమికొడదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతుసంఘం నాయకులు దస్తగిరి, యేసు రత్నం, ఎ.మల్లికార్జున, వెంకటనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

వజ్రకరూరు : వజ్రకరూరు మండల కేంద్రంలో రైతుసంఘం ఆధ్వర్యంలో 'కార్పొరేట్ విత్ ఇండియా' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపి రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు విరూపాక్షి మాట్లాడుతూ దేశ సంపదను దోచుకు తింటున్న కార్పొరేట్ కంపెనీలు దేశం విడిచి పోవాలని ఉద్దేశంతో క్విట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తితో ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న బిజెపిని సాగనంపదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతుసంఘం నాయకులు సుధాకర్, సత్యప్రకాష్, షేక్షావలి, మబూబ్‌బాషా, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రి : ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని గాంధీ విగ్రహం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ ఆదాని అంబానీ లాంటి కార్పొరేట్ కంపెనీల నుంచి వ్యవసాయ రంగాన్ని కాపాడాలన్నారు. దేశ సంపదను లూటి చేస్తున్న బడా కార్పొరేట్ కంపెనీలు దేశం విడిచి వెళ్లిపోవాలంటూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం మండల కార్యదర్శి రాజారామిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యురాలు శిరీషా, జయశేఖర్, పాయయ్య, అంకిరెడ్డి, నరసింహా, తదితరులు పాల్గొన్నారు.

పామిడి : దేశ సంపదను కొల్లగొడుతున్న కార్పొరేట్ కంపెనీలను తరిమికొట్టి వ్యవసాయ రంగాన్ని కాపాడాలని ఎపి రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు శుక్రవారం ఎపి రైతుసంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎపి రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు తరిమెల నాగరాజు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీల అనుకూల విధానాలు అనుసరిస్తూ వ్యవసాయ రంగాన్ని, ప్రభుత్వ రంగ సంస్థలు, అటవీ సంపద, ప్రకృతి వనరులను అంబానీ, అదానీ వంటి కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతున్నారని విమర్శించారు. ఈనేపథ్యంలో క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశ సంపదను లూటీ చేస్తున్న కార్పొరేట్ కంపెనీలను దేశం నుంచి ఖాళా చేయించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం సీనియర్ నాయకులు అనిమిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మల్లేష్, రైతుసంఘం నాయకులు, రాము, ఈశ్వరయ్య, నాగముని, వెంకటేశు, లక్ష్మీదేవి, వెంకట్రాముడు, మంజుల, జయమ్మ, నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

పామిడి : నిరసన తెలుపుతున్న రైతుసంఘం నాయకులు

గార్లదిన్నె : దేశ సంపదను లూటీ చేస్తున్న కార్పొరేట్లను తరిమికొడదామని ప్రజా, రైతుసంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈమేరకు శుక్రవారం మండల కేంద్రంలోని బస్టాండ్ నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకూ ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు, మండల కార్యదర్శి చెన్నారెడ్డి, వ్యవసాయ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నల్లప్ప, రాముడు, వలి, దామోదర్, మహబూబ్‌పీరా, నాగేంద్ర, రాము, రమణ, తదితరులు పాల్గొన్నారు.

ఎపిజిఎల్ఐ సమస్యలను పరిష్కరించాలి

విద్యాశాఖ సూపరింటెండెంట్‌కు యుటిఎఫ్ నేతల వినతి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఎపిజిఎల్ఐ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగమయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం విద్యాశాఖ సూపరింటెండెంట్ కుళ్లాయప్పను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఉద్యోగ, ఉపాధ్యాయుల జీవిత బీమా పాలసీదారులకు సంబంధించిన పాలసీ వివరాలు అప్‌డేట్ లేకపోవడంతో పాటు పాలసీదారులు ఎన్‌హాన్స్‌మెంట్ చేసిన మొత్తాలకు సంబంధించిన పాలసీ బాండ్లు జారీకాక చాలామంది ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే మధ్యకాలంలో పదవీ విరమణ పొందిన వారికి రావాల్సిన పాలసీ మొత్తాలు సకాలంలో అందక తీవ్ర ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. మరికొన్ని పాలసీదారుల గడువు పూర్తయినా ఫైనల్ చెల్లింపులు జరగడం లేదన్నారు. చనిపోయిన ఉద్యోగులకు చెల్లించాల్సిన పాలసీ సొమ్ములు సకాలంలో చెల్లించడం లేదన్నారు. వెంటనే ఆయా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ సుబ్బరాయుడు, సీనియర్ నాయకులు మహమ్మద్, జిలాన్, బికె.నారాయణ, శ్రీనివాసులు, చంద్రమోహన్, తదితరులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ చోరీలపై అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ

ప్రజాశక్తి-అనంతపురం క్రైం

సెల్‌ఫోన్ చోరీలపై ప్రత్యేక నిఘా ఉంచి అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ కెవి.మురళీకృష్ణ సూచించారు. శుక్రవారం రూ.53 లక్షల విలువజేసే 266 సెల్‌ఫోన్లను బాధితులకు అందజేశారు. వీటిలో పోగొట్టుకున్నవి 221 కాగా 45 చోరీకి గురైనవి ఉన్నాయి. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఇప్పుడు అందజేసిన వాటితో కలిపి జిల్లా పోలీసు శాఖ రూ.15.04 కోట్ల విలువజేసే 8,886 ఫోన్లను బాధితులకు అందజేశామన్నారు. ప్రస్తుతం అందజేస్తున్న మొబైల్ ఫోన్లలో అనంతపురం జిల్లా నుంచి 183, శ్రీసత్యసాయిలో 41, కర్నూలులో 15, కర్ణాటకలో 11, చిత్తూరులో 5, తెలంగాణలో 6, విశాఖపట్నంలో ఒక ఫోన్‌ను రికవరీ చేశామన్నారు. ఎవరైనా సరే అపరిచితులు అమ్మే ఫోన్లను కొనుగోలు చేయొద్దన్నారు. ముఖ్యంగా ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, తదితర ప్రదేశాల్లో మోసపు మాటలతో నమ్మబలికే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. మొబైల్ ఫోన్లు తస్కరించే వారిపై ప్రత్యేక నిఘా వేశామని, చాట్‌బాట్ సేవల ద్వారా బాధితులకు న్యాయం చేస్తున్నామన్నారు. ఫోన్ చోరీకి గురైనా, పోగొట్టుకున్నా చాట్ బాట్ లో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సీఎంఇఐ సేవలు ద్వారా నమోదు చేసుకోవాలని, ఎలా నమోదు చేసుకోవాలో వివరించారు.

బాధితులకు సెల్‌ఫోన్లు అందజేస్తున్న ఎస్పీ మురళీకృష్ణ

సమన్వయంతో సమస్యలు పరిష్కరించాలి : ఎంపిపి

ప్రజాశక్తి-వజ్రకరూరు

అధికారులు, ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకుని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఉరవకొండ ఎంపిపి నరసింహులు సూచించారు. శుక్రవారం ఉరవకొండ మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా ఎంపిటిసి వన్నూరు సాహెబ్, వ్యాసాపురం సర్పంచి సీతారాములు మాట్లాడుతూ తాగునీరు సరఫరాలో సంబంధిత శాఖ అధికారులు పూర్తిగా విఫలం చెందారన్నారు. ఇందుకు ఆర్‌డబ్ల్యుఎస్ జెఇ స్పందిస్తూ త్వరలోనే నీటి సమస్యను పరిష్కరిస్తామని ఈనెల 9 నుంచి 13వతేదీ వరకూ ఇంటింటికీ కొళాయిలపై పల్స్ సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. అలాగే సబ్సిడీతో అందిస్తున్న బియ్యం లబ్ధిదారులకు సక్రమంగా అందడం లేదని ఆరోపించారు. వ్యాసాపురం గ్రామంలో లబ్ధిదారులకు సక్రమంగా బియ్యం అందడం లేదని, వెంటనే చర్యలు చేపట్టాలని తెలిపారు. ఇందుకు తహశీల్దార్ మహబూబ్‌బాషా మాట్లాడుతూ మరో వారంరోజుల్లో లబ్ధిదారులకు సక్రమంగా బియ్యం, తదితర సరుకులు అందే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వీటితోపాటు అనేక సమస్యలను పరిష్కరించాలని పలువురు కోరారు. ఎంపిడిఒ సుబ్బరాజు మాట్లాడుతూ సమావేశంలో సభ్యులు తీసుకొచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు, సర్పంచులు, మండల స్థాయి ప్రభుత్వ శాఖ అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న నాయకులు, అధికారులు

ఐఎంఎ రాష్ట్ర కార్యవర్గంలో జిల్లా వైద్యులకు చోటు

ప్రజాశక్తి-అనంతపురం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నికల్లో జిల్లా వైద్యులకు చోటు లభించింది. గురువారం రాష్ట్ర ఐఎంఎ ఎన్నికల కమిషన్ నూతన కార్యవర్గ సభ్యుల పేర్లను ప్రకటించారు. ఇందులో జిల్లాకు చెందిన డాక్టర్ జి.హేమలత జాయింట్ సెక్రటరీగా, ఛైర్మన్‌గా అకాడమీ ఆఫ్ మెడికల్ స్పెషాలిటీస్ డాక్టర్ జె.శ్రీనాథ్, స్టేట్ వర్కింగ్ కమిటీ ఎగ్జిక్యూటివ్‌లుగా డాక్టర్ ఓ.మనోరంజన్‌రెడ్డి, డాక్టర్ ఎల్.అభిషేక్‌రెడ్డి నియామకమయ్యారు.

డాక్టర్ హేమలత | డాక్టర్ జె.శ్రీనాథ్ | డాక్టర్ మనోరంజన్‌రెడ్డి | డాక్టర్ ఎల్.అభిషేక్‌రెడ్డి

CHANGE OF NAME

I, KUKKAPALLI SUJATHA (Old Name) W/o SUDHAKAR KUKKAPALI residing at # 7-2, First Floor, Prakash Road, Anantapur, Anantapur (Dist.) Changing my name from KUKKAPALLI SUJATHA to **KOKA SUJATHA** (New Name). Hence for, I am being called as **KOKA SUJATHA** for all purposes.

విజిలెన్స్ అధికారుల తనిఖీలు

అనంతపురం : అనంతపురం ప్రాంతీయ నిఘా, అమలు అధికారి ఎం.మునిరామయ్య ఆదేశాల మేరకు శుక్రవారం శింగనమల మండలం ఉల్లికల్లు రేషన్ దుకాణంలో అధికారులు విస్తృత తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా రేషన్ దుకాణంలోని భౌతిక నిల్వల్లో వ్యత్యాసాలు ఉండటం గుర్తించారు. దీంతో జప్తు చేసి స్థానిక రెవెన్యూ అధికారులకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో అధికారులు జె.వాసుప్రకాష్, శివప్రసాద్, ఎన్.రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం ఆధ్వర్యంలో విరాళాల సేకరణ

గుత్తి : కేరళ రాష్ట్రంలోని వయనాడ్‌లో సంభవించిన వరద బాధితుల కోసం సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం గుత్తిలో విరాళాల సేకరణ చేపట్టారు. ఇందులో భాగంగా పట్టణంలోని బస్టాండుతోపాటు పలు ప్రాంతాల్లో విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి వి.నిర్మల, ఐద్వా మండల కార్యదర్శి ఎన్.రేణుక, కెవిపిఎస్ మండల కార్యదర్శి యు.మల్లికార్జున, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు సి.రమేష్ మాట్లాడుతూ వయనాడ్ ప్రాంతంలో వరదల వల్ల ఆస్తి, నష్టం ప్రాణ నష్టం జరగడం బాధాకరమన్నారు. వరద బాధితులకు చేయూతను ఇచ్చేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు రేవతి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

విరాళాలు సేకరిస్తున్న సిపిఎం నాయకులు

పామిడి : కేరళ రాష్ట్రంలోని వయనాడ్ బాధితుల కోసం శుక్రవారం ఎపి రైతు సంఘం, సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. స్థానిక ఎద్దులపల్లి రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం నుంచి బీసీసీ రోడ్డు, మెయిన్ బజార్‌లో ప్రతి దుకాణం వద్దకు వెళ్లి సహాయ నిధి వసూలు చేశారు. ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఇటీవల కేరళలోని వయనాడ్ ప్రాంతంలో ప్రకృతి బీభత్సం సృష్టించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదుకోవాల్సిన కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని దోషిగా చిత్రీకరించే ప్రయత్నం చేయడం దారుణమన్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో రాజకీయ ప్రయోజనాలు పక్కన పెట్టి బాధితులను ఆదుకోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే కాకుండా స్వచ్ఛంద సంస్థలు, ప్రజా సంఘాలు, పౌరసమాజాన్ని భాగస్వాములను చేసుకుని సహాయక చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం సీనియర్ నాయకులు అనిమిరెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి మల్లేష్, ప్రజాశక్తి రామాంజనేయులు, ప్రజాశక్తి గోపాల్, రాము, ఈశ్వరయ్య, నాగముని, వెంకటేష్, లక్ష్మీదేవి, వెంకటరాముడు, సిపిఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

బీటెక్ ఫలితాలు విడుదల

అనంతపురం : అనంతపురం జెఎన్‌టియు విశ్వవిద్యాలయం పరిధిలో నిర్వహించిన బీటెక్ 1వ సంవత్సరం 2వ సెమిస్టర్ (ఆర్23) రెగ్యులర్, బీ.టెక్ 1వ సంవత్సరం 2వ సెమిస్టర్ (ఆర్20), (ఆర్19), (ఆర్15) సప్లిమెంటరీ ఫలితాలు, బీ.టెక్ 1వ సంవత్సరం 1వ సెమిస్టర్ (ఆర్23), (ఆర్20), (ఆర్19), (ఆర్15) సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలు విడుదల చేసినట్లు డైరెక్టర్ అఫ్ ఎవాల్యుయేషన్ ఇ.కేశవరెడ్డి, కంట్రోలర్ అఫ్ ఎగ్జామినేషన్ బి.చంద్రమోహన్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫలితాల కోసం జెఎన్‌టియు వెబ్‌సైట్ www.jntua.ac.inను సంప్రదించాలని కోరారు.

ప్రయివేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

వజ్రకరూరు : ఉరవకొండలో అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రయివేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని రెవెల్యూయేషన్ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిరంజీవి డిమాండ్ చేశారు. శుక్రవారం ఎంఇఒ కార్యాలయంలో మండల విద్యాశాఖ అధికారి ఈశ్వరప్పకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉరవకొండలోని ప్రయివేట్ పాఠశాలల యజమానులు ట్యూషన్, హాస్టల్ ఫీజుల పేర గ్రామీణ ప్రాంత విద్యార్థుల తల్లిదండ్రులను పీల్చి పిప్పి చేస్తున్నారన్నారు. అలాంటి వాటిపై సంబంధిత అధికారులు పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని అధిక ఫీజులు వసూలు చేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్‌యు విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

బెలుగుప్ప : ఉద్యాన శాఖలో ప్రభుత్వం మంజూరు చేస్తున్న సబ్సిడీ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆత్మా పీడీ మద్దిలేటి, ఎడిఎ యల్లప్ప సూచించారు. శుక్రవారం కళ్యాణదుర్గం డివిజన్‌లోని కృషి విజ్ఞాన కేంద్రంలో ఈపంట నమోదుపై కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రాం నిర్వహించారు. ముందుగా కళ్యాణదుర్గం ఉద్యాన అధికారి ఎం.కృష్ణతేజ మాట్లాడుతూ ఉద్యాన పంటలు సాగు చేసిన ప్రతి రైతూ పంట నమోదు చేసుకోవాలన్నారు. వచ్చేనెల 15వతేదీ వరకూ ఈపంట నమోదు చేసుకోవచ్చన్నారు. ముఖ్యంగా ఉద్యానవన పథకాల్లో 40 నుంచి 50 శాతం వరకూ సబ్సిడీ వచ్చే పథకాలు ఉన్నాయన్నారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే ఎన్ఆర్ఈజీఎస్ కింద రైతులను గుర్తించడంతోపాటు ఫిట్టింగ్ ప్లాంటేషన్‌పై రైతులకు అవగాహన కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు పృథ్వీసాగర్, బ్రహ్మసముద్రం, కుందుప్పి, శెట్టూరు ఎఒలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతలపై రాజీపడొద్దు..

అనంతపురం కలెక్టరేట్ : శాంతి భద్రతల విషయంలో రాజీలేకుండా పని చేయాలని 4వ పట్టణ నూతన సీఐ సాయినాథ్‌కు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐ సాయినాథ్ శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా 4వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంశాలపై చర్చించారు. ఎక్కువ విస్తీర్ణం స్టేషన్ పరిధిలో ఉందని.. తగిన జాగ్రత్తలు తీసుకుంటూ శాంతి భద్రతలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. జాతీయ రహదారిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరిసర ప్రాంతాలపై నిఘా ఉంచాలన్నారు. నగరంలో గంజాయి, అక్రమ మద్యం, గుట్కా వంటివి లేకుండా చూడాలని ఆదేశించారు.

ఈక్రాప్ నమోదును వేగవంతం చేద్దాం

వజ్రకరూరు : ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఈ క్రాప్ నమోదును వేగవంతం చేద్దామని విడపనకల్ మండల వ్యవసాయాధికారి పెన్నయ్య సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని వేల్పుమడుగు గ్రామంలో పంట నమోదుపై వ్యవసాయ, రెవెన్యూ శాఖ క్షేత్రస్థాయి సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ క్రాప్ నమోదు జాయింట్ అజమాయిషీలో ఉన్నందున 'ఈ పంట' యాప్‌లో పంట నమోదు తప్పకుండా చేయాలని సూచించారు. ప్రస్తుతం మండలంలో 9731 ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగు చేశారన్నారు. వారందరూ పంటలను నమోదు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విఎఎ కుళ్లాయినాయక్, సర్వేయర్ నాసిర్‌హుసేన్, వీఆర్వో సునీత పాల్గొన్నారు.

గిరిజన పాఠశాల తనిఖీ

బుక్కరాయసముద్రం : ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మండలంలోని గిరిజన పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా పాఠశాలలోని ప్రతి తరగతినీ పరిశీలించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని భవిష్యత్తులో స్థానాలకు చేరుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల కేంద్రంలోని దేవరకొండ సమీపంలో ఐదెకరాల్లో భవనాన్ని నిర్మించేందుకు స్థలాన్ని పరిశీలించారు. ఇందుకు తగిన ఏర్పాట్లు చేయాలని తహశీల్దార్ పుణ్యవతిని ఆదేశించారు.

సాయుధ పోలీసు బలగాల పరేడ్ విన్యాసాలు

అనంతపురం క్రైం : ఎస్పీ కెవి.మురళీకృష్ణ ఆదేశాల మేరకు అనంతపురం పోలీసు పరేడ్ మైదానంలో ఈనెల 15న నిర్వహించే పంద్రాగస్టు వేడుకలకు సాయుధ పోలీసు బలగాలు సాధన చేశాయి. ఈ పరేడ్ ప్రాక్టీస్‌ను ఏ.ఆర్ డీఎస్పీ మునిరాజ శుక్రవారం పర్యవేక్షించారు. ఇందులో భాగంగా ఏ.ఆర్ సాయుధ పోలీసు బలగాలతోపాటు డాగ్ స్క్వాడ్, ఎన్‌సిసి విద్యార్థులు సాధన చేశారు. జాతీయ సమైక్యత, దేశభక్తి భావం వెల్లువిరిసేలా, నలుదిశలా వ్యాపించేలా పరేడ్ నిర్వహించాలని ఎస్పీ సూచించారు. ఈసాధనలో ఆర్ఐలు మధు, రాముడు, ఆర్ఎస్ఐలు జాఫర్, ముస్తఫా, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల ఛైర్మన్లకు సన్మానం

నార్పల : మండల పరిధిలోని వివిధ పాఠశాలల్లో నూతనంగా ఎన్నికైన కమిటీ ఛైర్మన్లను టిడిపి జిల్లా నాయకులు ఆలం వెంకట నరసానాయుడు శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆలం మాట్లాడుతూ ఛైర్మన్లు పాఠశాలలను ఎప్పటికప్పుడు సందర్శిస్తూ విద్యార్థులకు మౌలిక సౌకర్యాలు ఉన్నాయా.. లేవా.. అని పరిశీలిస్తూ ఉండాలన్నారు. ఉపాధ్యాయుల సమన్వయంతో పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తూ నాణ్యమైన విద్య, మధ్యాహ్న భోజనం అందించాలని సూచించారు.

మొక్కలు నాటి సంరక్షించాలి : మేయర్

అనంతపురం కార్పొరేషన్ : నగరంలో మొక్కలు నాటడమే కాకుండా సంరక్షణ చర్యలు చేపట్టాలని మేయర్ మహమ్మద్ వసీం పిలుపునిచ్చారు. డిప్యూటీ మేయర్ వాసంతితో కలిసి శుక్రవారం నగరంలోని 24, 25వ డివిజన్‌ల పరిధిలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా విపత్తు ఆక్సిజన్ ఆవశ్యకతను మానవాళికి తెలియజేసిందన్నారు. కావున ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సంపంగి రామాంజినేయులు, అనిల్‌కుమార్‌రెడ్డి, కమిషనర్ హరిబాబు, ఎడి ప్రసన్నలక్ష్మి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పేరూరు డ్యాంకు 'పరిటాల' పేరు హర్షణీయం

ఆత్మకూరు : పేరూరు అప్పర్ పెన్నార్ ప్రాజెక్టు కాలువకు పరిటాల రవీంద్రగా నామకరణం చేయడం హర్షనీయమని టిడిపి హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్‌బాబు శుక్రవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. 2018లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు దాదాపు రూ.804 కోట్లు మంజూరు చేసి కృష్ణాజలాలు తీసుకురావడంతోపాటు పరిటాల రవీంద్ర ప్రాజెక్టుగా నామకరణం చేశారన్నారు. అయితే వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వైఎస్ఆర్ కాలువగా నామకరణం చేశారన్నారు. ఈనేపథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో తిరిగి పరిటాల రవీంద్ర కాలువగా పేరు మార్చి శుక్రవారం ఆదేశాలు జారీ చేయడం సంతోషకరమన్నారు.

మాదిగ పుల్లప్పకు సన్మానం

నార్పల : ఎస్సీ వర్గీకరణ కోసం విశేషంగా కృషి చేసిన మండలంలోని రంగాపురం పులప్పను శుక్రవారం ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకుని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగతో కలిసి పుల్లప్ప చేసిన పోరాటాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యనారాయణ, రమణ, రాజు, శ్రీరాములు, నారాయణ, అద్దెప్ప, బయన్న, పుల్లయ్య, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

ముతవల్లిగా అవకాశం కల్పించాలని వినతి

శింగనమల : జామియా మసీద్ ముతవల్లిగా అవకాశం కల్పించాలని టిడిపి నాయకులు, ఆర్మీ మాజీ జవాన్ టి.జిలాన్ ఖాజాబీ శుక్రవారం జిల్లాకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీని కలిసి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యేతోపాటు టిడిపి సీనియర్ నాయకురాలు బండారు లీలావతిని కలిసి విన్నవించారు. ఈ కార్యక్రమంలో ముస్లిములు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బదిలీ ఎంపిడిఒకు సన్మానం

పుట్లూరు : బదిలీపై వెళ్తున్న ఎంపిడిఒ దస్తగిరిని శుక్రవారం స్థానిక కార్యాలయంలో సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఇందులో భాగంగా పూలమాలలు వెసి, శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి ఆనంద్‌ప్రసాద్, ఎఒ శ్రీధర్, ఎపిఒ చెన్నకేశవులు, టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

కోళ్లు, పాడి పరిశ్రమపై అవగాహన

బుక్కరాయసముద్రం : ఎస్సీ రైతులకు కోళ్లు, పాడి పరిశ్రమలపై జిల్లాలోని ఎస్సీ రైతులకు శుక్రవారం మండల పరిధిలోని రెడ్డిపల్లిలో ఉన్న కృషి విజ్ఞాన కేంద్రంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ మల్లేశ్వరి కెవికెలో చేపట్టే కార్యక్రమాలతోపాటు అందుబాటులో ఉన్న విత్తనాలు, కోళ్లు, పనిముట్లు, విలువ ఆధారిత పదార్థాల తయారీపై శిక్షణ ఇచ్చారు. అనంతరం రైతులకు 10కోళ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో డాక్టర్ మాధవి, డాక్టర్ చందన, కిషోర్ రెడ్, శశికళ, ప్రభు మిత్రారెడ్డి, 25 మంది రైతులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను ఆదుకోవాలని వినతి

అనంతపురం క్రైం : జిల్లాలో విధులు నిర్వహిస్తూ ప్రమాదాలకు గురై వైద్యఖర్చులు కూడా చెల్లించలేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న ఉపాధ్యాయులు సత్యవరప్రసాద్, మనోహర్‌ను ఆర్థికంగా ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్‌భాస్కర్ కోరారు. ఈమేరకు శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌ను కలిసి సిఎం రిలీఫ్ ఫండ్‌కు ప్రతిపాదనలు పంపాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఆపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రిస్వామి, ఎస్ఎల్‌టిఎ అధ్యక్షులు ఆదిశేషయ్య పాల్గొన్నారు.

ఆర్థికసాయం

పామిడి : ఇటీవల కిడ్నీ సమస్యతో బాధపడుతూ మృతిచెందిన పట్టణంలోని 1వ వార్డు కదిరిప్ప కుమారుడు ధనుంజయ కుటుంబానికి ఎమ్మెల్యే గుమ్మనూరు తనయుడు ఈశ్వర్ ఆదేశాల మేరకు టిడిపి నాయకులు శుక్రవారం రూ.20వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కత్రిమల ప్రభాకర్, బొల్లు శ్రీనివాసరెడ్డి, ముసలిరెడ్డి, జింకల సంజీవ, గౌస్‌పీరా, బొమ్మ మోహన్, రంగస్వామి, నరసప్ప, లడ్డు లక్ష్మన్న, హమాలీ గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

జూదరులు అరెస్టు

పుట్లూరు : మండల పరిధిలోని సూరేపల్లి గ్రామ వద్ద శుక్రవారం పేకాట ఆడుతున్న ఆరుగురిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ హేమాద్రి తెలిపారు. వివరాల్లోకి వెళ్తే... సూరేపల్లి వద్ద పేకాట ఆడుతున్నట్లు పక్కా సమాచారం రావడంతో దాడి చేసి నిందితులను అరెస్టు చేయడంతోపాటు రూ.2,050 సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

బంగారు నగలు చోరీ

గుత్తి : బస్సులో ప్రయాణిస్తున్న ఓ మహిళ నుంచి బంగారు నగలు చోరీకి గురైన ఘటన శుక్రవారం గుత్తిలో చోటు చేసుకుంది. ఆత్మకూరు మండలం యాలేరు గ్రామానికి చెందిన నాగవేణి గుంతకల్లుకు వెళ్లేందుకు గుత్తిలో బస్సు ఎక్కింది. అయితే ఆమె వద్ద ఉన్న బ్యాగులోని 4.5 తులాల బంగారు ఆభరణాలను గుర్తుతెలియని దుండగులు అపహరించుకెళ్లారు. ఘటనపై బాధితురాలు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.